

## రామాయంపేట మున్సిపాలిటీలో..
# అవినీతిపై బీజేపీ ఆగ్రహం

- అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి : శ్రీనివాసరావు
- గతంలో అధికారులను సమర్థించినవారే, అవినీతి అంటున్నారు: రాగి రాములు.
- రామాయంపేటలో పార్టీ కండువాలు మారుతున్నాయి తప్ప నాయకులు మారడం లేదు

2


www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

శుక్రవారం
15-05-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 131

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 5





# ఏం జరిగినా భయపడొద్దు
# మీకు మేమున్నాం!

- టౌన్‌ప్లానింగ్‌లో ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి అండగా పలుకుబడి..?
- ఆరోపణలు వినిపిస్తున్నా మారని వైఖరి?
- అధికారుల తీరుపై విమర్శలు
- ఫైల్ కదలాలంటే ముందుగా వారినే కలవాలా..?
- అధికారులకంటే ఔట్‌సోర్సింగ్ సిబ్బందికే ఎక్కువ ప్రాధాన్యత..?
- ఫిర్యాదులు చేసిన వారిపైనే ఒత్తిళ్లు..?
- ఉన్నతాధికారులకు ఫిర్యాదుల దిశగా

3

(రేపటి సంచికలో మరో కథనం... )

తెల్లాపూర్ డివిజన్‌లో పట్టణాభివృద్ధి, నిర్మాణ అనుమతుల వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరించే టౌన్‌ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న పరిణామాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్న కొందరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రస్తుత, బదిలీ అయిన కొందరు అధికారులు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వంలో పెద్దలు మనవాళ్లే.. మీపై ఏ ఫిర్యాదు వచ్చినా మేమున్నాం.. ఎవరూ ఏమీ చేయలేరు అంటూ భరోసా ఇస్తున్నారనే ప్రచారం కార్యాలయంలో జోరుగా సాగుతోందని సమాచారం.

రామచంద్రపురం, మే 14 (సిరిన్యూస్)

## పెట్రోల్ బంకుల
# ఇష్టారాజ్యం
## సౌకర్యాలు శూన్యం




- నిబంధనలు గాలికి.. తనిఖీలు శూన్యం!
- నాణ్యత, పరిమాణంపై అనుమానాలు
- ఫైర్ సేఫ్టీ పరికరాల పరిస్థితి ఏంటి?
- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న యజమానులు
- కొరవడిన నియంత్రణ

5

రామాయంపేట, మే 14 (సిరి న్యూస్) మెదక్ జిల్లాలో ఉన్న ప్రధాన పట్టణల్లోను ఆయా మండల పరిధిలోని పలు పెట్రోల్ బంకులు నిబంధనలకు తిలోదకాలు ఇస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం శాఖ మరియు చమురు సంస్థలు నిర్దేశించిన కనీస భద్రతా ప్రమాణాలు, వినియోగదారుల సౌకర్యాలను అనేక బంకుల యజమానులు గాలికి వదిలేశారు. నిత్యం రద్దీగా ఉండే కాశ్మీర్ టు కన్యాకుమారి 44వ జాతీయ రహదారి మరియు రామాయంపేట మండల కేంద్రంలోని బంకుల్లో పర్యవేక్షణ కరువవడంతో వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.



# శిశు విక్రయాలపై
# నిఘా ఏది?

- విక్రయాలు జరుగుతుంటే చోద్యం చూస్తున్న అధికారులు
- మెదక్ లో వరుస ఘటనలు
- సంక్షేమ శాఖ పనితీరుపై అసహనం
- క్రెడిల్ కేంద్రాలపై అవగాహన కరువు
- అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం

4

# రామాయంపేట మున్సిపాలిటీలో..
# అవినీతిపై బీజేపీ ఆగ్రహం

- అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. శ్రీనివాసరావు
- -గతంలో అధికారులను సమర్ధించినవారే, అవినీతి అంటున్నారు: రాగి రాములు.
- -రామాయంపేటలో పార్టీ కండువాలు మారుతున్నాయి తప్ప నాయకులు మారడం లేదు.



రామాయంపేట, మే 14 (సిరి న్యూస్)రామాయంపేట మున్సిపాలిటీ అవినీతికి అడ్డాగా మారిందని, నిధుల దుర్వినియోగానికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో అవినీతి కూరుకుపోయిందని, గతంలో జరిగిన కోటి 60 లక్షల రూపాయల అవినీతిపై చర్యలు తీసుకోక ముందే తాజాగా మరో 30 లక్షల రూపాయల గోల్మాల్ వెలుగులోకి రావడం సిగ్గుచేటని విమర్శించారు.

### అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి: శ్రీనివాసరావు

6

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా ఈ అక్రమాలకు పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, కేవలం కార్యాలయాలకు తాళాలు వేసి కాలయాపన చేయడం సరి కాదని అన్నారు. దుర్వినియోగమైన రెండు కోట్ల రూపాయల నిధులను వెంటనే రికవరీ చేయాలని, ఈ విషయంలో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి అడ్మినిస్ట్రేషన్ పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

### గతంలో అధికారులను సమర్ధించినవారే, ఇప్పుడు అవినీతి అంటున్నారు: రాగి రాములు

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు మాట్లాడుతూ గతంలో మున్సిపల్ అధికారులు చేస్తున్న పనులను, రికార్డులను సమర్ధించిన కాంగ్రెస్ నాయకులే, ఇప్పుడు ఎన్నికల ఖర్చు కోసం 30 లక్షల రూపాయలు వాడారని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అప్పట్లో మున్సిపల్ ఆఫీసుకి వెళ్లి డైరీలు, బుక్కులు తీసి అంతా సక్రమంగానే ఉందని అధికారులకు మద్దతు తెలిపిన ప్రస్తుత పాలక వర్గ సభ్యులు, ఇప్పుడు అవకతవకలు జరిగాయని చెప్పడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని విమర్శించారు. రామాయంపేటలో కేవలం పార్టీ కండువాలు మారుతున్నాయి తప్ప నాయకులు మారడం లేదని, గత 20 ఏళ్లుగా ప్రజల సొమ్మును దోచుకుంటూ అభివృద్ధిని విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### మున్సిపల్ కార్యాలయం ముట్టడికి హెచ్చరిక.

రామాయంపేట మున్సిపాలిటీలో జరుగుతున్న నిధుల దుర్వినియోగంపై ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. అధికారులు, రాజకీయ నాయకులు కలిసి చేస్తున్న ఈ అవకతవకలపై జిల్లా కలెక్టర్ స్పందించి పూర్తిస్థాయి విచారణ జరిపించకపోతే, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంకర్ గౌడ్, ఓబిసి రాష్ట్ర నాయకులు చింతల శేఖర్, పట్టణ మాజీ అధ్యక్షుడు భానుచందర్, పార్టీ నాయకుడు దోమకొండ రాములు, బాసం అనిల్, యాదగిరి యాదవ్, సంతోష్, వెల్మల రమేష్మ రియు ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# చిన్నారిపై వీధి కుక్కల దాడి





తూప్రాన్ మే 14 సిరి న్యూస్ : తూప్రాన్ పట్టణంలో వీధి కుక్కల బెడదపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు చిల్డ్రన్ హై స్కూల్ ప్రాంతంలో గురువారం సాయంత్ర సమయంలో ఇంటి వద్ద ఆడుకుంటుండగా 8 సంవత్సరాల చిన్నారి అమీరా బేగంపై వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించారు ఇదే కాకుండా గ్రామ ప్రాంతాలలో కూడా చిన్నారులపై వీధి కుక్కల దాడులు జరుగుతున్నాయని వీధి కుక్కల దాడులు జరగకుండా వెంటనే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని వీధి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.







- టౌన్‌ప్లానింగ్‌లో ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి అండగా పలుకుబడి..?
- ఆరోపణలు వినిపిస్తున్నా మారని వైఖరి..?
- అధికారుల తీరుపై విమర్శలు
- ఫైల్ కదలాలంటే ముందుగా వారినే కలవాలా..?
- అధికారులకంటే ఔట్‌సోర్సింగ్ సిబ్బందికే ఎక్కువ ప్రాధాన్యత..?
- ఫిర్యాదులు చేసిన వారిపైనే ఒత్తిళ్లు..?
- ఉన్నతాధికారులకు ఫిర్యాదుల దిశగా

సిరి







# ఏం జరిగినా భయపడొద్దు
# మీకు మేమున్నాం!

**రామచంద్రపురం, మే 14 (సిరిన్యూస్):** తెల్లాపూర్ డివిజన్‌లో పట్టణాభివృద్ధి, నిర్మాణ అనుమతుల వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరించే టౌన్‌ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న పరిణామాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్న కొందరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రస్తుత, బదిలీ అయిన కొందరు అధికారులు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వంలో పెద్దలు మనవాళ్లే.. మీపై ఏ ఫిర్యాదు వచ్చినా మేమున్నాం.. ఎవరూ ఏమీ చేయలేరు అంటూ భరోసా ఇస్తున్నారనే ప్రచారం కార్యాలయంలో జోరుగా సాగుతోందని సమాచారం.

## వ్యవహారాలన్నీ ‘కీలక వ్యక్తి’ చుట్టూనే..?

టౌన్ ప్లానింగ్ కార్యాలయానికి వచ్చే ప్రజలను నేరుగా అధికారులను కలిసే అవకాశం లేకుండా ముందుగా ఒక ప్రత్యేక వ్యక్తి వద్దకు మళ్లిస్తున్నారనే ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. ముఖ్యంగా నిర్మాణ అనుమతులు, ఫైళ్ల కదలికలు, లేఅవుట్లు, ఇతర టౌన్‌ప్లానింగ్ అంశాల్లో ఈ ఔట్‌సోర్సింగ్ సిబ్బందే కీలకంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. “పని జరగాలంటే ముందు వారినే కలవాలి” అన్న అభిప్రాయం ప్రజల్లో బలపడుతున్నట్లు తెలుస్తోంది

## గ్రామ పంచాయతీ నుండి అదే వ్యక్తి..?

తెల్లాపూర్ గ్రామపంచాయతీ హయాం నుంచే ఒకే వ్యక్తి టౌన్‌ప్లానింగ్ విభాగంలో కొనసాగుతున్నాడని, అతనికి ఉన్న పలుకుబడి కారణంగానే ఇప్పటికీ అదే స్థాయిలో ప్రభావం చూపుతున్నాడని సహోద్యోగులే చర్చించుకుంటున్నట్లు సమాచారం. ఇతనిపై గతంలో పలువురు ఉద్యోగులు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోవడం బదులు ఫిర్యాదు చేసిన వారిపైనే ఆగ్రహం వ్యక్తం చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో పలువురు ఉద్యోగులు బహిరంగంగా మాట్లాడేందుకు వెనుకంజ వేస్తున్నట్లు తెలుస్తోంది.

## నిర్మాణదారులకు ‘సెటిల్‌మెంట్ పాయింట్’గా మారిందా..?

నిర్మాణదారులు నేరుగా అధికారులను కాకుండా ఔట్‌సోర్సింగ్ సిబ్బందినే సంప్రదించడం ఇప్పుడు కార్యాలయంలో సాధారణంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫైళ్లు త్వరగా కదలాలన్నా, అనుమతులు వేగంగా రావాలన్నా కొందరు మధ్యవర్తుల ద్వారా ఈ సిబ్బందినే సంప్రదిస్తున్నారనే చర్చ సాగుతోంది. దీంతో కార్యాలయంలో అధికారిక వ్యవస్థ కంటే అనధికార వ్యవస్థే బలంగా పనిచేస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## ఉన్నతాధికారులకు ఫిర్యాదుల దిశగా...

ఈ వ్యవహారాలపై అసంతృప్తిగా ఉన్న కొందరు స్థానికులు త్వరలోనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. టౌన్‌ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న వ్యవహారాలపై సమగ్ర విచారణ చేపట్టి పారదర్శకత తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. అధికారుల అండతో కొందరు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాత్రపై గత కొంతకాలంగా వస్తున్న ఆరోపణలు ఇప్పుడు మరింత చర్చకు దారితీస్తున్నాయి. ప్రజలకు పారదర్శక సేవలు అందించాల్సిన విభాగంలో మధ్యవర్తుల హవాపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

(రేపటి సంచికలో మరో కథనం...)

# శిశు విక్రయాలపై నిఘా ఏది?

**మెదక్ ప్రతినిధి, మే14 (సిరి న్యూస్)** మెదక్ జిల్లాలో వరుసగా వెలుగుచూస్తున్న శిశు అక్రమ అమ్మకాల ఘటనలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. తాజాగా పుట్టిన నాలుగు రోజుల పాపను రూ.3 లక్షలకు విక్రయించిన ఘటన బయటపడటంతో శిశు సంక్షేమ శాఖ పనితీరుపై తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికే వారం రోజుల వ్యవధిలోనే మరో రెండు శిశు విక్రయాల వ్యవహారాలు బయటపడగా, జిల్లాలో అక్రమ దతత ముఠాలు చురుకుగా తిరుగుతున్నాయన్న అనుమానాలు వ్యకమవుతున్నాయి. అయినేప్పటికీ శిశు సంక్షేమ శాఖ, సంబంధిత అధికారులు ముందసు చర్యలు తీసుకోకపోవడంపై ప్రేజలు మండిపడుతున్నారు.

- విక్రయాలు జరుగుతుంటే చోద్యం చూస్తున్న అధికారులు
- మెదక్ లో వరుస ఘటనలు
- సంక్షేమ శాఖ పనితీరుపై అసహనం
- క్రెడిల్ కేంద్రాలపై అవగాహన కరువు
- అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం

### వరుస ఘటనలు... కానీ చర్యలు ఎక్కడ?

మెదక్ జిల్లాలో ఇటీవల ఒకటి తర్వాత ఒకటి శిశు అక్రమ విక్రయాల కేసులు వెలుగులోకి వస్తున్నాయి. లైఫ్ కేర్ ఆసుపత్రిలో జరిగిన ఘటన మరవకముందే ఇప్పుడు మరో పసికందు విక్రయ వ్యవహారం బయట పడింది. హవేలీ ఘనపూర్ మండల పరిధిలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినట్లు సమాచారం. అయినప్పటికీ జిల్లాలో శిశు అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. "ప్రతి ఘటన బయటపడిన తర్వాతే స్పందిస్తారా? ముందే గుర్తించే వ్యవస్థ లేదా?" అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.పేదరికం, నిరక్షరాస్యత, చట్టాలపై అవగాహన లేకపోవడమే ఈ ఘటనలకు ప్రధాన కారణమని అధికారులు చెబుతున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించడంలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.


పిల్లలను అమ్మడం, కొనడం నేరమని చాలామందికి తెలియదని స్థానికులు చెబుతున్నారు. చట్టబద్ధ దత్తత ప్రక్రియ గురించి కూడా గ్రామాల్లో సరైన ప్రచారం లేకపోవడంతో మధ్యవర్తుల మాటలు నమ్మి ప్రజలు తప్పుదోవ పడుతున్నారని అ ంటున్నారు. మెద క్ ఎంసిహెచ్ ఆసుపత్రిలో ప్రభుత్వం 'క్రెడిల్' వ్యవస్థ ఏర్పాటు చేసినప్పటికీ చాలా మందికి దాని గురించి అవగాహన లేదని తెలుస్తోంది.పిల్లలను పెంచే స్థోమత లేని కుటుంబాలు చట్టబద్ధంగా ప్రభుత్వానికి అప్పగించవచ్చని తెలియకపోవడంతో కొందరు అక్రమ మార్గాలను ఆశ్రయిస్తున్నారని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.



క్రెడిల్ కేంద్రాల గురించి ప్రతి గ్రామంలో ప్రచారం జరిగి ఉంటే ఈ పరిస్థితి వచ్చేదే కాదని మహిళా సంఘాలు విమర్శిస్తున్నాయి.

### మధ్యవర్తుల ముఠాలు ఎలా పెరుగుతున్నాయి?

పేద కుటుంబాలను గుర్తించడం, పిల్లలు లేని దంపతులతో సంబంధాలు పెట్టించడం, డబ్బు బేరాలు కుదుర్చడం వంటి వ్యవహారాలు ఒక్కరోజులో జరిగేవి కావని ప్రజలు అంటున్నారు.దీనికి గ్రామస్థాయిలోనే కొందరు మధ్యవర్తులు, సమాచార దారులు పనిచేస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అయినా ఇలాంటి ముఠాలపై ముందస్తు సమాచారం సేకరించడంలో శిశు సంక్షేమ శాఖ విఫలమైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



ప్రసవాలు జరిగే ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద పర్యవేక్షణ బలహీనంగా ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పుట్టిన పిల్లల వివరాలు, అనుమానాస్పద కదలికలు, మధ్యవర్తుల రాకపోకలపై ప్రత్యేక నిఘా లేకపోవడంతో శిశు అక్రమ విక్రయాలు పెరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగే డెలివరీలపై కూడా ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

### అధికారుల మధ్య సమన్వయం లేదు

శిశు సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ, ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖల మధ్య సమన్వయం లోపించిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఒక శాఖకు సమాచారం వచ్చినా మరో శాఖకు చేరకపోవడంతో అక్రమ దత్తత ముఠాలు నిర్భయంగా వ్యవహరిస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.

జిల్లాలో వరుసగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా సంబంధిత అధికారులపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదానికి గురయ్యే కుటుంబాలను గుర్తిస్తున్నారా? అనాథ పిల్లలు, పేద కుటుంబాలపై ఎలాంటి సర్వేలు నిర్వహిస్తున్నారు? అనే ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

పసిపిల్లలకు ధర కట్టి అమ్ముకునే స్థితి రావడం సమాజానికి మచ్చ అని మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

"పేదరికం కారణమైతే ప్రభుత్వం అండగా నిలవాలి కానీ పిల్లలను అమ్ముకునే పరిస్థితి ఎందుకు రావాలి?" అని ప్రశ్నిస్తున్నాయి.అక్రమ దత్తత ముఠాలను అరికట్టడంలో విఫలమైన అధికారులపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాయి.

### ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌కు డిమాండ్

జిల్లాలో శిశు అక్రమ విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు

ఆసుపత్రులపై ప్రత్యేక నిఘా

అనుమానాస్పద మధ్యవర్తుల గుర్తింపు,చట్టబద్ధ దత్తత ప్రక్రియపై ప్రచారం,

క్రెడిల్ కేంద్రాలపై విస్తృత అవగాహన ప్రమాదంలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

పసికందులకు ధర కట్టే దారుణాలు ఆగాలంటే అధికారులు కేవలం కేసులు నమోదు చేయడం కాకుండా మూలకారణాలపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.








# పెట్రోల్ బంకుల ఇష్టారాజ్యం

## సౌకర్యాలు శూన్యం




**నిబంధనలు గాలికి..**
**తనిఖీలు శూన్యం!**
**నాణ్యత, పరిమాణంపై అనుమానాలు**
**ఫైర్ సేఫ్టీ పరికరాల పరిస్థితి ఏంటి?**
**ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న యజమానులు.**
**కొరవడిన నియంత్రణ.**


రామాయంపేట, మే 14 (సిరి న్యూస్) మెదక్ జిల్లాలో ఉన్న ప్రధాన పట్టణల్లోను ఆయా మండల పరిధిలోని పలు పెట్రోల్ బంకులు నిబంధనలకు తిలోదకాలు ఇస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం శాఖ మరియు చమురు సంస్థలు నిర్దేశించిన కనీస భద్రతా ప్రమాణాలు, వినియోగదారుల సౌకర్యాలను అనేక బంకుల యజమానులు గాలికి వదిలేశారు. నిత్యం రద్దీగా ఉండే కాశ్మీర్ టు కన్యాకుమారి 44వ జాతీయ రహదారి మరియు రామాయంపేట మండల కేంద్రంలోని బంకుల్లో పర్యవేక్షణ కరువవడంతో వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.





### పెట్రోల్ బంకుల్లో సౌకర్యాలు నిల్..

నిబంధనల ప్రకారం ప్రతి పెట్రోల్ బంక్ వద్ద వినియోగదారులకు ఉచితంగా గాలి నింపే సదుపాయం, స్వచ్ఛమైన త్రాగునీరు, శుభ్రమైన మరుగుదొడ్లు ఉండాలి. కానీ, మెదక్ జిల్లాలో మండలంలోని పలు బంకుల్లో గాలి నింపే యంత్రాలున్నా, 'రిపేర్' అనే బోర్డులతో దర్శనమిస్తున్నాయి. మరికొన్ని చోట్ల మరుగుదొడ్ల నిర్వహణ అధ్వాన్నంగా ఉండటంతో ప్రయాణికులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా, అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడే 'ప్రథమ చికిత్స కిట్' (First Aid Kit) అందుబాటులో ఉంచడంలోనూ యజమానులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.



### నాణ్యత, పరిమాణంపై అనుమానాలు

చాలా బంకుల్లో ఇంధన ధరలను స్పష్టంగా కనిపించేలా డిజిటల్ బోర్డులపై ప్రదర్శించడం లేదు. వినియోగదారులు ఒకవేళ నాణ్యతను పరీక్షించే 'ఫిల్టర్ పేపర్ టెస్ట్' లేదా పరిమాణాన్ని చూపే '5 లీటర్ల జార్ టెస్ట్' అడిగితే, సిబ్బంది పొంతన లేని సమాధానాలు చెబుతూ తప్పించుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే వాహనదారుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని బంకులు పరిమాణంలో కోత విధిస్తున్నట్లు సమాచారం. గతంలో రామాయంపేట పట్టణంలో వాహనదారులు పెట్రోల్ బంకుల మందు ఆందోళన కూడా చేశారు.

### ఫైర్ సేఫ్టీ పరికరాల పరిస్థితి ఏంటి?

పెట్రోల్ బంకులు అత్యంత ప్రమాదకరమైన జోన్లు. ఇక్కడ అగ్నిమాపక యంత్రాలు, ఇసుక బకెట్లు ఎప్పుడూ పని చేసే స్థితిలో సిద్ధంగా ఉండాలి. అయితే, మెదక్ జిల్లా పరిధిలోని కొన్ని బంకుల్లో ఈ పరికరాలు తుప్పు పట్టి కనిపిస్తున్నాయి. అగ్నిమాపక శాఖ అనుమతులు సకాలంలో రెన్యువల్ చేస్తున్నారా, లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

### అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

సివిల్ సప్లై అధికారులు, రెవెన్యూ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే బంకులపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. కల్తీ జరిగినట్లు తేలినా, తక్కువ కొలతతో అమ్మినా భారీ జరిమానాలతో పాటు లైసెన్స్ రద్దు చేసే అధికారం ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో తనిఖీలు మచ్చుకైనా కనిపించడం లేదని స్థానికులు వాపోతున్నారు. నిబంధనలు అతిక్రమిస్తే 'ఎక్స్‌ప్లోజివ్ లైసెన్స్, 'సేల్స్ లైసెన్స్' శాశ్వతంగా రద్దు చేసే అవకాశం ఉంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మెదక్ జిల్లాలోని పెట్రోల్ బంకులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, వినియోగదారులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

### కొత్త వాటి బంకుల్లో కూడా సదుపాయాలు నిల్.

ఈ మధ్యకాలంలో కొత్తగా పెడుతున్న పెట్రోల్ బంకుల్లో కూడా వినియోగదారులకు కావలసిన సదుపాయాలు ఉండడం లేదు. అవి ఏమి లేకున్న, యజమానులు పెట్రోల్ బంకులు ప్రారంభించి, వారి వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్నారు. ఇటీవల రామాయంపేటలో ప్రారంభమైన రిషి పెట్రో మార్ట్ లో కూడా సదుపాయాలు లేకపోవడం గమనించదగ్గ విషయం. గాలి నింపే యంత్రం పనిచేయడం లేదని సిబ్బంది తెలిపారు. అలాగే బంకులో మూత్రశాల ఉన్న వాటర్ లేక నిరుపయాగంగా ఉన్నాయి. ఈ బంకుతోపాటు చాలా బంకుల్లో కూడా కనీస వసతుల కల్పనలో యజమానులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.